## ఎట్టకేలకు జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అరెస్ట్..

బెంగళూరు: మహిళలపై వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ (ప్రజ్వల్ రేవణ్ణ)ను బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. గురువారం అర్ధరాత్రి దాటిన జర్మనీ నుంచి బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రజ్వలిని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం భారీ భద్రత విచారణ నిమిత్తం సీఐడీ కార్యాలయానికి వెళ్లింది.ఎన్డీయే కూటమి హాసన పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీచేశారు. అయితే ఎవరైనా మహిళలపై ఆయన వ్యక్తిగత దాడి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో కొట్టిన విషయం తెలిసిందే. దీంతో గత ఏప్రిల్‌లో ఆయన దేశం విడిచి పారిపోయారు. ఇప్పటివరకు ఆయనపై మూడు కేసులు నమోదయ్యాయి.ఈనేపథ్యంలో ప్రజ్వల్‌కు నాలుగుసార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్ నోటీసు, రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగ శాఖ చర్యలు చేపట్టింది. అయితే విచారణకు హాజరుకావాలని ఆయన తాత, మాజీ దేవెగౌడ, తండ్రి హెచ్‌డీ రేవణ్ణ, మాజీ ముఖ్యమంత్రి


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :91 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 01-06-2024 | పేజీలు:4 వెల: 2.00


# బిషప్ తుమ్మబాలకు రేవంత్ రెడ్డి నివాళి..



హైదరాబాద్: మాజీ ఆర్చ్ బిషప్ తుమ్మబాల (80) అనారోగ్యంతో గత రాత్రి కన్నుమూశారు. వరంగల్ బిష్‌పగా 25 ఏళ్ల పాటు పనిచేసిన తుమ్మబాల అంత్యక్రియలు నేడు నిర్వహించారు.సికింద్రాబాద్ సెయింట్ మేరీ బసిలికీలో తుమ్మబాల పార్థివశరీరానికి అంతిమ క్రతువు జరిపారు..

నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్

సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ స్కూల్‌లో అంతిమ యాత్ర కోసం ఉంచిన తుమ్మబాల భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. శవ పేటికపై పుష్ప గుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు.. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సమాజ నిర్మాణంలో తుమ్మబాల ఎనలేని సేవలందించారన్నారు. ప్రజలకు శాంతి, మత సామరస్యం, విద్యను అందించారన్నారు. వ్యక్తిగతంగా తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు.కాగా.. 2019 ఎంపీ ఎన్నికల్లోనూ, 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమను మంచి మనసుతో ఆశీర్వదించారని చెప్పారు. వారి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఆయన మరణం అభిమానులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. వారి సేవలను కొనియాడుతూ.. వారి సందేశం స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఆయన సేవలు మరవలేనివన్నారు. ఇన్ని రోజులు ఆయన ఇచ్చిన సందేశాన్ని అందరూ పాటించి ముందుకు సాగాలని సీఎం తెలిపారు.కాగా, వరంగల్ జిల్లా నర్మెట్టలో 1944 ఏప్రిల్ 24న జన్మించిన తుమ్మ బాలను పోప్ సెయింట్ జాన్‌పాల్ 2 ద్వారా 1986 నవంబరు 17న వరంగల్ రెండో బిషప్ గా నియమితులయ్యారు. అనంతరం పోప్‌బెనడిక్ట్ తుమ్మ బాలను 2011 మార్చి 12న హైదరాబాద్ ఆర్చ్ బిషప్ గా నియమించారు.

# తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల షెడ్యూల్ ఇదే

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు ఏర్పాట్లు చేశారు. జూన్ 2న ఉదయం 9.30కు గన్ పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తారు.ఆరోజు ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం సోనియాగాంధీ ప్రసంగం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది..మరోవైపు, జూన్ 2 సాయంత్రం ట్యాంక్ బండ్‌పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30కు ముఖ్యమంత్రి ట్యాంక్ బండ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు.దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు..అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్ బండ్పై ఇటు చివర నుంచి అటు చివరి వారకు




భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదాపు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ ఫ్లాగ్ వాక్ జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ (13.30 నిమిషాల) గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి సన్మానం చేస్తారు.రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగరం మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు.

# జూన్ 2న లొంగిపోతాను.. ప్రకటించిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ గడువు శనివారంతో ముగిసిపోనున్న నేపథ్యంలో తాను ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు ఇంటి నుంచి బయలుదేరి లొంగిపోనున్నట్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన మద్దతుదారులు, పార్టీ శ్రేణులకు, ఢిల్లీ ప్రజలకు సందేశం విడుదల చేశారు.సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు జూన్ 1వ తేదీతో ముగిసిపోనుందని, కోర్టు ఆదేశాల మేరకు జూన్ 2న లొంగిపోవాల్సి ఉందని, ఇందులో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందొద్దని సూచించారు. లొంగిపోయేందుకు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నేను ఇంటి నుంచి బయలుదేరుతానని, మేము నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని, దేశం కోసం నా జీవితాన్ని త్యాగం చేయాల్సి వస్తే.. ఎవరూ ఆందోళన చెందొద్దని విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ తెలిపారు. 50 రోజుల జైలు శిక్షలో ఆరోగ్యం గణనీయంగా క్షీణించినట్లు కేజ్రీవాల్ తెలిపారు.ఫలితంగా భారీగా బరువు తగ్గానని, జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా బరువు పెరగలేదని పేర్కొన్నారు. ఇన్ని సవాళ్లు ఎదురైనా ఢిల్లీ ప్రజల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమన్నారు. తమ సర్కారు అమలు చేస్తున్న అన్ని స్కీమ్‌లు యధాతథంగా ఉంటాయని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్తు, మొహల్లా క్లినిక్‌లు, ఆసుపత్రులు, ఉచిత మందులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి నిత్యావసర సేవలు, కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా హామీ



ఇచ్చారు.కేజ్రీవాల్‌ను ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సుప్రీంకోర్టు మే 10న కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1వ తేదీ వరకు బెయిల్ మంజూరు చేసింది. ఇక జూన్ 2న ఆయన లొంగిపోవాల్సి ఉంది. దీంతో బెయిల్‌ను మరో ఏడు రోజులు పొడిగించాలని కేజ్రీవాల్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన అభ్యర్థనను సుప్రీంకోర్టు రిజిస్ట్రీ స్వీకరించలేదు. దీంతో ఆయన ఆదివారం లొంగిపోనున్నారు.

# జూన్ 9న గ్రూప్ 1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



వికారాబాద్ మే 31 : గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. జూన్ 9 న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, విధి విధానాలపై శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖపరమైన జిల్లా అధికారులు, రూట్ ఆఫీసర్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ను ఎలాంటి తప్పిదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను 13 కేంద్రాల్లో 5468 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.వికారాబాద్ లో 7, తాండూర్ లో 4, పరిగిలో 2 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని మౌలిక వసతులతో పాటు ఫర్నిచర్, త్రాగునీరు, నిరంతర విద్యుత్తు, ఫ్యాన్లు, టాయిలెట్లు వుండేలా జాగ్రతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసరమైన మందులతో పాటు వైద్య సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతిం చకూడదని కలెక్టర్ అధికారులకు సూచించారు. టీఎస్ పీఎస్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని ఆయన సూచించారు.పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి పూర్తి పోలీస్ బందోబస్తు మధ్య, ప్రోటోకాల్ ప్రకారం పరీక్ష కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల్లో విధులు నిర్వహించే సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అనధికార వ్యక్తులు లేకుండా పకడ్బందీ జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, గ్రూప్-1 రీజినల్ కోఆర్డినేటర్ డా.రాజేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ లు ఉన్నారు.

విత్తనాల షాప్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సురేష్ ఏజెన్సీ వితరణ షాపును వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ వికారాబాద్ మండల వ్యవసాయ అధికారి జ్యోతితో కలిసి స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఎవరు నకిలీ విత్తనాలు విక్రయించినా కఠిన చర్యలు తప్పని సంబంధిత షాప్ ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు ఎవరు విచారాలను నకిలివి విక్రయించిన సంస్థలపై పీడీఎఫ్ నమోదు చేయడం జరుగుతుందని ఎవరు కూడా ప్రసిద్ధి లేని విత్తనాలు కొనకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మండల వ్యవసాయ అధికారి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో లంచావతారులు




హైదరాబాద్,మే31: నీటిపారుదల శాఖలో నలుగురు అధికారులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. ఓ దస్త్రం ఆమోదానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్‌లను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించి కీలక అధికారి ఒకరు త్రుటిలో తప్పించు కోవడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగింది. ఆయన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన అధికారులు పొద్దుపోయే వరకు సోదాలు కొనసాగించారు. సుమారు 4 గంటలు శ్రమించి నాలుగో వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... నీటిపారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయం అధికారుల్ని ఓ దస్త్రం ఆమోదం కోసం ఓ వ్యక్తి ఆశ్రయించారు. ఇక్కడే ఈఈగా పనిచేస్తున్న భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్ ముగ్గురూ రూ.2.5 లక్షలు లంచం ఇస్తే ఆమోదిస్తామని డిమాండ్ చేసినట్లు తెలిసింది. అంగీకరించిన వ్యక్తి తొలుత రూ.1.5 లక్షలు ముట్టజెప్పారు. ఇంకో రూ.లక్ష ఇవ్వాల్సి ఉంది. దీన్ని గురువారం సాయంత్రం ఈఈ కార్యాలయంలోనే తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈలోపు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారు నిఘా పెట్టారు. నీటిపారుదల శాఖ అధికారులు రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం తీసుకోవడంలో కీలకపాత్ర పోషించిన అధికారి అప్పుడే అక్కడి నుంచి వెళ్లిపోయారు. సుమారు 4 గంటల పాటు ఆయన ఆచూకీ కోసం శ్రమించిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. అలాగే నాంపల్లిలోని నీటిపారుదల శాఖలో ఏసీబీ సోదాలు ముగిశాయి. నలుగురు నిందితులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. నాంపల్లిలోని రెడ్‌హిల్స్ ఉన్న నీటిపారుదల శాఖ ఆఫీసులో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నికేశ్‌లు లంచం తీసుకుంటుంగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించిన కీలక అధికారి పరారీ కావడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగుతున్నది. రాత్రి నాలుగు గంటలపాటు శ్రమించి నాలుగో వ్యక్తిని అధికారులు పట్టుకున్నారు.

# విమర్శకులకు అభివృద్దే మా సమాధానం

నిజామాబాద్,మే31: నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. దశాబ్ది ఉత్సవాల వేళ తెలంగాణ ఏం సాధించిందో అని అడిగే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్ధిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడాలని కోరుకుంటున్నామని, బిఆర్ఎస్ నిర్ణయాత్మక పాత్ర పోషించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటబోతున్నది చెప్పారు.కేసీఆర్ ప్రధానమంత్రి కావలన్నదే ప్రజల ఆకాంక్ష అని వెల్లడించారు. అప్పుడే ఆయన సారథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో తెలంగాణలో అనుసరించిన పథకాలు అమలవుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే సమస్యలు రావని అననారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడమే కేసీఆర్‌కు మాత్రమే చేసి చూపారని అన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. పిల్లలు తాగే పాలపైనా జీఎస్టీ విధించిన ఘనుడు మోదీ. ఈ ఎన్నికల్లోనూ చెడుపై మళ్లీ మంచే గెలవాలి. బిఆర్ఎస్ గెలుపే తెలంగాణకు నిజమైన పండుగ కావాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడాయని వివరించారు.



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు జరిగాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చకు తాము సిద్ధమని అన్నారు. కెసిఆర్ మాత్రమే రాష్ట్రానికి, దేశానికి దిశా నిర్దేశం చేయగల నాయకుడని అన్నారు.

## రుణమాఫీ పేరుతో మోసం చేశారు: బిజెపి

ఆదిలాబాద్,మే31: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మరోసారి మోసం చేసిందని ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్యే పాయలశంకర్ విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వక పోగా నిరుద్యోగు లకు భృతి ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించలేదన్నారు. ఫసల్‌భీమా కింద డబ్బులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. అలాగే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో చిత్తశుద్ధి లేదన్నారు.

# అగ్నిగుండంలా ఢిల్లీ ... 108 జ్వరంతో వ్యక్తి మృతి

న్యూఢిల్లీ : ఢిల్లీ అగ్నిగుండాన్ని తలపిస్తోంది. వడగాల్పులతో మండిపోతోంది. వడదెబ్బ తగిలి ఓ మధ్య వయస్సు వ్యక్తి మృతి చెందాడు. అయితే అతడి శరీరాన్ని చూసి డాక్టర్లు ఆశ్చర్యపోయారు. అతని శరీర సాధారణం కంటే 10 డిగ్రీలు ఎక్కువగా (108 డిగ్రీలు) ఉన్నాయి..! సోమవారం రాత్రి జరిగిన ఈ వివరాలను రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రి డాక్టర్ రాజేశ్ శుక్లా కలిగి ఉన్నారు."బిహార్ దర్భాంగా పట్టణానికి చెందిన 40 ఏళ్ల వ్యక్తి సోమవారం ఢిల్లీలో వడదెబ్బకు సిద్ధమయ్యాడు. వెంటనే ఆర్ఎంఎల్ ఆసుపత్రిలో చేరారు. ఆయన శరీరం 108 డిగ్రీ ఫారన్హీట్‌కు చేరుకోవడం చూసి ఆందోళనకు పనికొస్తుంది ఆయనను ఎలాగైనా కాపాడాలని శతథా ప్రయత్నించాం. కానీ అతివేడి కారణంగా ఆయన శరీరంలో కాలేయం విఫలమైంది. ఇలా వెంటవెంటనే పలు అవయవాలు వైఫల్యం చెందడంతో ఆయన కన్నుమూశారు'



## సంపాదకీయం

శనివారం 01-06-2024

# దిగజారిన ప్రచారం

ఎన్నికల ప్రచారం ఎలా ఉండకూడదు అనడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాలే ఉదాహరణగా నిలుస్తాయి. ఆయన స్థాయికి అవి ఏమాత్రం తగవని చెప్పడం చిన్నమాట అవుతుంది. ఇదివరకటి అటల్ బిహారీ వాజపేయీ తరహాలో కాకుండా ఈసారి బీజేపీ ప్రచారం నిండా మోదీయే పరుచుకున్నారు. అసాధారణమైన రీతిలో బీజేపీ మ్యానిఫెస్టోకు 'మోదీ గ్యారంటీ' అని పేరుపెట్టారు. ఒక్కమాటలో చెప్పాలంటే మోదీ మంత్రాన్నే బీజేపీ నమ్ముకుంది. ఆయన కూడా ఎక్కడ చూసినా తానే అన్నట్టుగా దేశమంతటా తిరుగుతూ సుడిగాలి ప్రచారం జరిగింది. మార్చి 16 నుంచి మే 30వ తేదీ వరకు ఆయన 206 బహిరంగ సభలు, రోడ్ షోలలో 150 గంటల పాటు ప్రసంగించారు, 80 ఇంటర్వ్యూల్లో వెయ్యి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఇదొక రికార్డు అని కూడా అంటున్నారు. మోదీ ప్రచారంలో ఈ రాశికి తగ్గ వాసి కొరవడటం, చౌకబారుతనం పదేపదే తొంగిచూడటంపై దేశ ప్రజానీకం విస్మయానికి గురైంది. అయితే ఏడు దశల ఎన్నికల్లో ఒక్కో విడత ముగుస్తున్నకొద్దీ మోదీ ప్రచార స్థాయి 'ఆకాశంబున నుండి.. శంభుని శిరంబందుండి శీతాద్రి' అన్నట్టుగా దిగజారుతూ వస్తున్న సంగతి గమనించవచ్చు. ఎన్నికలకు ముందు నాటి అంచనాలు పోలింగ్ సరళిని బట్టి తారుమారు అవుతుండటమే అందుకు కారణమనే మాట బలంగా వినిపించింది. బీజేపీ ఓడిపోతున్నదనే జోస్యాలు అంతకంతకూ ఊపందుకోవడం మొదలైంది. ముఖ్యంగా బీజేపీకి కంచుకోట లాంటి ఉత్తరాదిలోనే ఎదురుగాలులు వీస్తున్నాయనే విశ్లేషణలు పెరుగుతూ పోతుంటే మోదీలో నిస్పృహ కట్టలు తెంచుకుంటున్నట్టు కనిపించింది. పదేండ్ల కాలంలో తాను సాధించిన విజయాల గురించి గానీ, మళ్లీ అధికారమిస్తే రాబోయే రోజుల్లో సాధించే ఘనకార్యాల గురించి గానీ ప్రధాని మాట్లాడలేదు. ఆయన ప్రసంగాలన్నీ విపక్షాలను లక్ష్యంగా చేసుకుని సాగిపోయాయి. కాంగ్రెస్‌ను పెద్ద బూచిగా చూపించడం కొంచెం శృతి మించింది. మతపరమైన భావజాలం కట్టలు తెంచుకుంది. కాంగ్రెస్ గెలిస్తే వారసత్వ పన్నులు వేస్తారనీ, అందరి సొమ్ము పోగుచేసి కొందరికే ఇస్తారనీ, రాజస్థాన్ ప్రచారంలో ఓటర్లను మోదీ ప్రకటించారు. ఆ తర్వాత ఏకంగా కాంగ్రెస్ మహిళలు మెడల్లోనుంచి మంగళసూత్రాలూ లాగేసుకుంటారు అనేదాకా పోయారు. అధిక సంతానం కలిగి ఉండేవారు, సరిహద్దులను దాటి వచ్చేవారు అంటూ ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. ఒప్పందం దుమారం చెలరేగింది. విపక్షాలు ఒత్తిడి తేవడంతో ఎన్నికల సంఘం సుతిమెత్తగా అయినా మందలించక తప్పలేదు. ఈ పరనింద ఇలా కొనసాగిస్తూనే ఆత్మస్తుతిలో పడిపోయారు. 'నన్ను దైవం పంపింది' అనే దగ్గర మొదలుపెట్టి 'నేనే దేవుణ్ణేమో' అనేదాకా వెళ్లిపోయారు. జాతిపిత గాంధీజీ గురించి తాజాగా చేసిన వ్యాఖ్య ఈ పతనావస్థకు పరాకాష్ఠ. అటెన్‌బరో దర్శకత్వంలో 1982లో విడుదలైన ఆంగ్ల చిత్రం గాంధీ వల్లనే మహాత్మునికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని ప్రధాని స్థాయి వ్యక్తి అనడం ఏ రకంగానూ ఆమోదయోగ్యం కాదు. శోభస్కరం అంతకంటే కాదు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ నిర్వహించిన పాత్ర ఏమిటో కొత్తగా చర్చించాల్సిన విషయం కానేకాదు. ప్రపంచవ్యాప్తంగా ఆయన అభిమానులు, అనుయాయులు అసంఖ్యకంగా ఉన్నారు. ఒక మండేలా, ఒక మార్టిన్ లూథర్‌కింగ్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన మార్గాన పయనించి చరితార్థులైనవారందరో చరిత్రకు సుపరిచితమే. 'ఇలాంటి ఒక మానవుడు రక్తమాంసాలతో ఈ భూమి మీద నడిచాడా' అని రాబోయే తారలు విస్తుపోతాయని ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ అర్పించిన నివాళి జగత్ప్రసిద్ధం. గాంధీజీ ఈ దేశంలో, ఆ మాటకు వస్తే ప్రపంచంలో చర్చాంశం కాకుండా ఎన్నడూ పోలేదు. కానీ ఈ దేశ పరిపాలనా వ్యవస్థ శిఖరస్థానంలో ఉన్న మోదీతో విభేదిస్తుండటం విస్మయం కలిగిస్తోంది. ఆయనకు సొంత అభిప్రాయాలు ఉండొచ్చు. లేదా బీజేపీ భావజాలంలో అదొక భాగమై ఉండొచ్చు. కానీ ప్రభుత్వాధినేతగా బహిరంగంగా వ్యాఖ్యానించడం మాత్రం సమర్థనీయం కాదు. వివాదాల జోలికి పోని సౌమ్యుడిగా పేరున్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చెప్పినట్టుగా మోదీ ప్రసంగాలు ప్రధాని పదవి హుందాతనాన్ని దిగజార్చేవిగా ఉన్నాయనేది అక్షరసత్యం.

# 1982 దాకా గాంధీ ఎవరో ప్రపంచానికి తెల్వదు!



న్యూఢిల్లీ, మే 29: దేశ జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహాత్మాగాంధీపై 1982లో సినిమా తీసే వరకు ఆయనెవరో ప్రపంచానికి తెలియదని. కాంగ్రెస్ ముందస్తుని గత కేంద్ర ప్రభుత్వాలు గాంధీ గురించి తగిన విధంగా ప్రచారం చేయలేదని విమర్శలు చేశారు. గత 75 ఏండ్ల కాలంలో గాంధీకి అత్యున్నత ప్రపంచ ఖ్యాతిని తీసుకురావడం మన బాధ్యత కాదా? అని ఆయన ప్రశ్నించారు. ఏబీపీ న్యూస్ చానెల్‌కు మంగళవారం ఇచ్చిన ఇంటర్వ్యూ సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'గాంధీజీ చాలా గొప్ప వ్యక్తి. కానీ ఆయన గురించి ఎవరికీ తెలియదని చెబుతున్నందుకు నన్ను క్షమించండి. 1982లో ఆయనపై సినిమా తీసే వరకు గాంధీ గురించి ప్రపంచానికి తెలియదు. సినిమా తర్వాత అతను ఎవరనే తెలుసుకునేందుకు ప్రపంచం ఆసక్తి చూపింది. చేయాల్సిన పని మనం చేయలేదు. మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా గురించి ప్రపంచానికి తెలిస్తే, మహాత్మా గాంధీ కూడా వారికంటే తక్కువేమీ కాదు. ఈ సందర్భంగా అందరూ అంగీకరించాలి' అని ప్రధాని మోదీ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా తిరిగి తర్వాతన తాను ఈ విషయాన్ని చెబుతున్నానన్నారు. గాంధీజీ ద్వారా భారతదేశాన్ని గుర్తించాలని అభిప్రాయపడ్డారు. మహాత్మా గాంధీ జీవితం ఆధారంగా 1982లో 'గాంధీ' పేరుతో ఓ చిత్రం వచ్చింది. దీనికి రిచర్డ్ అటెన్‌బరో దర్శకత్వం వహించారు.

### గాంధీ వారసత్వాన్ని నాశనం చేస్తున్న మోదీ

మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. దేవుడు ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నట్టు బుధవారం తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. 'గెట్ వెల్ సూన్' అంటూ మోదీతో కూడిన ఓ ఇది కూడా షేర్ చేసింది. గాంధీ వారసత్వాన్ని నాశనం చేశారు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్. మహాత్మాగాంధీ గురించి ప్రధాని ప్రపంచానికి తెలియదని చెబుతున్న త్వరలో పదవి నుంచి తప్పుకోనున్న మోదీ.. ఆయన ఏ ప్రపంచంలో బతుకుతున్నారో తనకు తెలియడం లేదని ఎద్దేవా చేశారు. వారణాసి, ఢిల్లీ, అహ్మదాబాద్‌లలో గాంధీ పేరుతో ఉన్న సంస్థలను బీజేపీ సర్కారే నాశనం చేసింది. గాంధీని హత్య చేసిన గాడ్సే సైద్ధాంతిక వారసులు మహాత్మాగాంధీ చూపిన సత్యమార్గాన్ని అనుసరించలేరని అన్నారు. దేశానికి మోదీ లాంటి వ్యక్తి ప్రధాని కావడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనేత్.

# గులాబీ నేతల వ్యూహాత్మక మౌనమేనా

కరీంనగర్,: పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ తరువాత.. బీఆర్ఎస్?లో సైలెంట్ కనబడుతుంది. ఎక్కడా హడావిడి కనబడటం లేదు. నేతలు కూడా.. ఎన్నికల పోలింగ్ గురించి పెద్దగా చర్చించడం లేదు. అయితే, రెండు నియోజకవర్గాలు మినహా మిగతా ఐదు నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇవ్వలేమన్న భావన కనబడుతుంది. దీంతో ఇక్కడ ఫలితం ఏ విధంగా వస్తుందో ఉత్కంఠ నేతల్లో కనబడుతుంది. కరీంనగర్ పరిధిలో బీఆర్ఎస్ అవిర్భావం నుంచి 2018 ఎన్నికల వరకు హడావిడి కనిబడింది. కానీ 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్?కి ఉహించని షాక్ తగిలింది. అప్పటి నుంచి వరుసగా అనుకున్న స్థాయిలో ఫలితాలు రావడం లేదు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా గట్టి షాక్ తగిలింది. అయితే, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిందుకు ప్రయత్నం చేసింది. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి వినోద్ కుమార్ బరిలోకి దిగారు. రెండు నెలల పాటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఖచ్చితంగా గెలువలనే పట్టుదలతో ముందుకు సాగారు. బిజేపీ నుంచి బండి సంజయ్, కాంగ్రెస్ నుంచి రాజేందర్రావు పోటీ చేశారు. అయితే పోలింగ్ తమకు అనుకూలంగా లేదని నేతల్లో చర్చ సాగినట్లు తెలుస్తోంది. దీంతో ముఖ్య నేతలు ఈ విషయం గురించి పెద్దగా చర్చించడంలేదు. వినోద్ కుమార్ కూడా పూర్తిగా పోలింగ్?పై సమీక్ష నిర్వహించేందుకు విముఖత చూపినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గంలో ముగ్గురు ఎమ్మెల్యేలు.. బలమైన నేతలు ఉన్నప్పటికీ గట్టిగా పోటీ ఇవ్వలేకపోయామనే భావన వ్యక్తమైంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ స్థానాలు ఉంటే.. సిరిసిల్ల, హుజురాబాద్ నియోజకవర్గాల్లోనే, బీఆర్ఎస్?కి అనుకూలంగా ఓట్లు పడ్డాయి. మిగతా ఐదు నియోజకవర్గాల్లో ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదని తెలుస్తోంది. ముఖ్యంగా అర్బన్ ప్రాంతంలో బీఆర్ఎస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. కరీంనగర్ అసెంబ్లీలో కూడా అనుకున్న స్థాయిలో ఓట్లు బీఆర్ఎస్?కి రాలేదనే చర్చ సాగింది. పోలింగ్?కు ముందు చొప్పదండి, సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, హంజారాబాద్లో మెజారిటి ఓట్లు వస్తాయని నేతలు భావించారు. అందుకు విరుద్ధంగా పోలింగ్ సరళి కనబడింది.



హుస్నాబాద్లో, కాంగ్రెస్, బిజేపీ మధ్యనే గట్టి పోటీ నెలకొంది. అదే విధంగా, మానకొండూరు, చొప్పదండిలో బిజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోరు కనబడింది. దీంతో అనుకున్న స్థాయిలో బీఆర్ఎస్?కు ఓట్లు రాలేదని నేతల్లో అభిప్రాయం ఏర్పాడినట్లు చర్చ జరుగుతోంది. దీంతో ఎన్నికల తర్వాత నుంచి ముఖ్య నేతలంతా సైలెంట్ ఆయ్యారు. అయితే సైలెంట్ ఓట్లు తమను గట్టెక్కిస్తాయనే ధీమాతో ఉన్నారు. వినోద్ కుమార్ కూడా మీడియా చిట్ చాట్?లో మోదీ వేవ్ కనబడిందని ప్రస్తావించారు. అయితే పోరాటం చేసే బీఆర్ఎస్?కి ప్రజల మద్దతు ఉందని చెబుతున్నారు. ఇక్కడ త్రిముఖ పోరు ఉండటంతో తమకే లాభం జరుగుతుందని బీఆర్ఎస్ నేతలు ధీమాతో ఉన్నారు. అయితే క్షేత్ర స్థాయిలో నివేదికలు ప్రతికూలంగా ఉన్నాయన్న వార్తలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో 7 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు బలంగా ఉన్న సమయంలోనే వినోద్ కుమార్ ఓడిపోయారు. ప్రస్తుతం ఉన్న ప్రతికూల పరిస్థితిల్లో ఎలాంటి ఫలితం వస్తుందనే ఉత్కంఠ నేతల్లో కనిపిస్తోంది.

# రెండు పార్టీల్లో...అదే ధీమా



విశాఖపట్టణం,: ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు ముగిశాయి. అభ్యర్థుల్లో ఇంకా టెన్షన్ మాత్రం అలాగే ఉంది. పోలింగ్ శాతం భారీగా పెరగడంతో అంచనాలు ఎవరికీ అందడం లేదు. ఎవరికి వారే పోలింగ్ శాతం పెరగడం తమకు అనుకూలంగానే చెప్పుకుంటున్నారు. కౌంటింగ్ జరిగే నాలుగో తేదీ వరకూ ఎవరిది గెలుపు అన్నది తెలయకున్నప్పటికీ అనేక సర్వేలు.. విశ్లేషణల కోసం నాయకుల నుంచి క్యాడర్ వరకూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం పెరగడం వల్ల ఎవరికి ప్రయోజనం అన్న దానిపై కూడా అనేక రకాల విశ్లేషణలు మొదలయ్యాయి. ప్రభుత్వంపై కసితోనే అంత పెద్ద సంఖ్యలో జనం పోలింగ్ కు క్యూ కట్టారని కూటమి నేతలు అంటుంటే.. ఈసారి పాజిటివ్ ఓటు కారణంగానే ఇంత స్థాయిలో ఓటింగ్ జరిగిందని అధికార వైసీపీ నేతలు చెబుతున్నారు. ప్రచారంలోనూ జగన్ తనకు మంచి చేస్తేనే ఓటు వేయాలని కోరడాన్ని ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. పేదలకు, పెత్తందారులకు మధ్య పోటీ అంటూ ఒక వర్గాన్ని తన సొంతం చేసుకునేందుకు జగన్ ప్రయత్నించారు. దీంతో పాటు ప్రతి ఎన్నికల మాదిరిగా కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను కూడా తరలించడంలో వైసీపీ కూడా ముందంజలోనే ఉందంటున్నారు. బస్సులు, రైళ్లలో వచ్చిన వాళ్లంతా తమకే మద్దతు పలుకుతారని, కార్లు, విమానాల్లో వచ్చిన వారు తమకు యాంటీ చేసి ఉండవచ్చన్న అభిప్రాయం కూడా వైసీపీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. వైసీపీలో ఈసారి గెలుపు తమదేనన్న ఆత్మవిశ్వాసం అయితే పుష్కలంగా కనపడుతుంది. అధినేత జగన్ నుంచి కిందిస్థాయి క్యాడర్ వరకూ గెలుపు ఏమాత్రం వెనకడుగు వేయకపోవడం కూడా ఆలోచింప చేస్తుంది. మరో వైపు కూటమి పార్టీలు కూడా అంతే నిబ్బరంగా ఉన్నాయి. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత అడుగడుగునా కనపడిందంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం మారితేనే తమ భవిష్యత్ బాగుపడుతుందన్న అంచనాకు వచ్చిన ప్రజలు పోలింగ్ కేంద్రాలకు క్యూకట్టారని చెబుతున్నారు. దీంతో పాటు టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ కూడా సూపర్ హిట్ అయిందంటున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, ప్రతి మహిలకు పదిహేను వందల రూపాయలు ఇవ్వడం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పిన హామీ పనిచేయడం వల్లనే మహిళలు పెద్దయెత్తున తరలివచ్చారంటున్నారు. కర్ణాటక, తెలంగాణలో కూడా ఇదే తరహా ఫలితాలు వచ్చి అక్కడ ప్రభుత్వాలు మారడానికి గ్యారంటీలు కారణమని కూటమి నేతలు ధంకా భజాయించి మరీ చెబుతున్నారు. అయితే ఐప్యాక్ సంస్థ ముఖ్యమంత్రి జగన్ కు ఇచ్చిన నివేదికలో 156 స్థానాలు వస్తుందని చెప్పినట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగు తుంది. అందులో ఆరు జిల్లాల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేస్తుందని కూడా ఐప్యాక్ సంస్థ నివేదిక ఇచ్చినట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. గత ఎన్నికల్లో కర్నూలు, కడప, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి మరో రెండు జిల్లాలు అధికంగ క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు నివేదిక రావడంతో వైసీపీ నేతల్లో ఆనందోత్సహాలు వెల్లవిరిస్తున్నాయి. అయితే ఇందులో ఎంత మాత్రం వాస్తవముందన్నది బయటకు తెలియక పోయినప్పటికీ ఏ జిల్లాలో ఈసారి వైసీపీ క్లీన్ స్వీప్ చేసే అవకాశాలు లేవన్నది టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నప్పుడు క్లీన్ స్వీప్ ఎలా సాధ్యమవుతుందని వారు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద క్లీన్ స్వీప్ జిల్లాలపై కూడా బెట్టింగ్ లు జోరుగా సాగుతున్నట్లు తెలిసింది.

## రాజధాని నుంచి నిర్మాణసామాగ్రి తరలింపు

అమరావతి: రాజధాని ప్రాంతం నుంచి నిర్మాణ సామగ్రి తరలింపు వ్యవహారంపై ఎట్టకేలకు సీఆర్‌డీఏ స్పందించింది. గురువారం అమరావతి నుంచి తరలిస్తున్న సామగ్రిని సీఆర్‌డీఏ అధికారులు అడ్డుకున్నారు. అమరావతిలోని తాళ్లాయిపాలెం గ్రామంలో ఎల్‌అండ్‌టీ సంస్థకు చెందిన యార్డ్ నుంచి భూగర్భ విద్యుత్తు కేబుళ్లకు అమర్చేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ స్పేసర్‌లను తరలిస్తుండగా అడ్డుకున్నారు. ఎల్‌అండ్‌టీ స్టాక్ యార్డులో సీఆర్‌డీఏ ఇంజినీరింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే, ప్లాస్టిక్ స్పేసర్‌లకు సీఆర్‌డీఏ ఎలాంటి బిల్లులు చెల్లించలేదని అధికారులు స్పష్టం చేశారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సామగ్రిని తరలించడం పట్ల సంబంధిత గుత్తేదారు సంస్థకు నోటీసులు జారీ చేసినట్టు సీఆర్‌డీఏ తెలిపింది. ఇకపై అమరావతి ప్రాంతంలో నిర్మాణాలకు ఉద్దేశించిన సామగ్రి తరలింపునకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని గుత్తేదారు సంస్థలకు సీఅర్‌డీఏ స్పష్టం చేసింది. రాజధాని అమరావతిలో గత కొన్ని రోజులుగా విద్యుత్తు తీగల బండిళ్ల తరలింపు కొనసాగింది. మంగళవారం ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ 8 బండిళ్లను 4 కంటెయినర్లలో విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురానికి తీసుకెళ్లింది. ఎన్నికల ఫలితాలు రావడానికి కొద్ది రోజుల ముందు రాజధాని సామగ్రిని తరలించడం దారుణమని రాజధాని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఫోన్‌ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

న్యూఢిల్లీ,తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రికి రాష్ట్ర బీజేపీ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. తెలంగాణలో బయటపడుతున్న గత ప్రభుత్వ కుంభకోణాలపై సీబీఐతో దర్యాప్తు జరపాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించేలా రేవంత్ సర్కార్ కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కుంభకోణాలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణలో ప్రతి వారం ఒక్కో కుంభకోణం వెలుగులోకి వస్తోందన్నారు. గత ప్రభుత్వ కుంభకోణాలు బయట పడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. అక్రమాలు, కుంభకోనాలు వెలుగులోకి వస్తున్నా సీబీఐ దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం కోరకపోవడాన్ని ప్రభాకర్ తప్పుపట్టారు. సివిల్ సప్లైస్ కుంభకోణాన్ని సీబీఐతో దర్యాప్తు జరపాలన్నారు. అనేక ప్రముఖులు, జడ్జీలు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వార్తలు వచ్చాయన్నారు. దుబ్బాక ఎన్నికల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ట్యాపింగ్ చేశారని, డీజీపీపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీఎం రేవంత్ రెడ్డి చాలా తేలికగా తీసుకున్నట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్ర అవతరణ వేడుక లకు సోనియాగాంధీని పిలవడంపై రాష్ట్ర బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. వందల మంది బలిదానాలకు సోనియా గాంధీయే కారణమని, తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ క్షమాపణలు చెప్పి దశాబ్ది వేడుకలకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహి స్తున్నపుడు అప్పటి ప్రధాని,పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిన పార్టీలను ఎందుకు ఆహ్వానించడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలను ఆహ్వానించనప్పుడు అది పార్టీ కార్యక్రమం అవుతుందన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి సహా అనేక మంది బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ దర్యాప్తు లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో డ్రగ్స్,పేపర్ లీకేజీల, నయిమ్ వ్యవహారం వచ్చినపుడు వాటిని కేసీఆర్ రాజకీయంగా ఉపయోగించుకున్నారన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం, ఉద్యమకారులు, తెలంగాణ వాదులతో చర్చలు జరపలేదని విమర్శించారు. సోనియాను పిలవడం ఆపి మిగతా పక్షాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర చిహ్నం బయటకు వచ్చిన తరువాత రాష్ట్ర బీజేపీ నాయకత్వం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

# విద్యార్థుల జీవితాలతో ఐటీడీఏ చెలగాటం

వరంగల్,హన్మకొండ, జనగామ,ములుగు, మహబూబాబాద్, భూపాల పల్లి,వరంగల్‌జిల్లాల ఐటీడీఏ పరిధి పాఠశాలలో, హాస్పిటల్స్,సెల్ఫ్ మేనేజ్‌మెంట్,హాస్టల్స్,వైటీసీఎస్,పీఈటీసీలలో డీటీడీవోల డిపుటేషన్స్ దందా అంతాఇంత కాదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ డిప్యుటేషన్స్‌కు ప్రధాన కారణం గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేనని ఆ సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరు జిల్లాలోని పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందంటున్నారు. అక్కడి పాఠశాలల పరిస్థితిని తెలుసుకోకుండ క్రిందిస్థాయి అధికారులు ఇచ్చే తప్పుడు నివేదికలు చూసి ఇదే వాస్తవమని ప్రకటించడం విచారకమని గిరిజన సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నియబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్స్ కొనసాగుతున్నా యని అనేక మార్లు గిరిజన సంఘాలు ఫిర్యాదు చేసిన గిరిజన సంక్షేమం ఉన్నతాధికారులు నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందని వారు వాపోతున్నారు. ఈ డిప్యూటేషన్స్ కారణంగా ఈ ఆరు జిల్లాల్లోని గిరిజన బాలుర, బాలికల పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్, 10వ తరగతి ఫలితాలపై ప్రభావం చూపుతున్నాయని వారు అంటున్నారు. దీంతో పాఠశాలలపై నమ్మకాలు పోతున్నాయి. ఇలా గిరిజన సంక్షేమశాఖ అధికారులు ఇష్టారాజ్యంగంగా వ్యవహరించటం మూలంగా గిరిజన విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడుతుందని ఆదివాసి, గిరిజన సంఘాలు వాపోతున్నాయి.

## ఆదిలాబాద్‌లో పత్తి రైతుల ఆందోళన

ఆదిలాబాద్,పత్తివిత్తనాల కోసం రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఆదిలాబాద్‌లో వరుసగా మూడోరోజూ రైతులు విత్తనాల కోసం రోడ్డెక్కారు. అయితే పలు జిల్లాల్లో విత్తన సంక్షోభం నెలకొన్నది. విత్తనాల కోసం రైతుల వెతలు అన్నీ ఇన్నీ కావు. పచ్చిరొట్ట విత్తనాలనే పంపిణీ చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. జనుము, జీలుగ, పచ్చి రొట్ట విత్తనాలు ఇవ్వలేని ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరిపడా ఇస్తుందా..అని రైతులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా పత్తి విత్తనాలకొరతపై రైతుల ఆగ్రహం వ్యక్తంగా చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా మూడో రోజు విత్తనాల కొరతతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారులు ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. విత్తనాల పంపిణీ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని పంజాబ్ చౌక్‌లో రైతులు ధర్నా చేపట్టారు. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విత్తనాల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ ఉన్న ప్రముఖ కంపెనీ పత్తి విత్తనాలను హోల్‌సేల్ వ్యాపారి మరో దుకాణానికి తరలించడం ఆదిలాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మూడు రోజులుగా రైతులు బారులు తీరి ఆ కంపెనీ విత్తనాల కోసం ఇబ్బందులు పడుతుండగా గురువారం ఆదిలాబాద్ పట్టణం కిసాన్ చౌక్‌లోని నిఖిల్ ట్రేడర్స్ విత్తనాల దుకాణం నుంచి వాహనంలో 160 బ్యాగులను ఇచ్చోడ కేంద్రానికి తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. రోజంతా లైన్లో నిల్చుంటే రెండు పత్తి విత్తన బ్యాగులు కూడా దొరకడం లేదని, ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు డీలర్‌ను నిలదీసిన రైతులంతా పంజాబ్ చౌరస్తా రహదారిపై బైఠాయించడంతో ఉద్రిక్తత నెలకొంది. వెంటనే డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అక్కడికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. హోల్ సేల్ దుకాణం నుంచి ఇచ్చోడ రిటైల్ డీలర్‌కు వే బిల్లుతో సహా పత్తి విత్తనాల ప్యాకెట్లు పంపుతున్నట్టు డీలర్ తెలిపాడు. దీంతో ఆగ్రహించిన రైతులు దొంగచాటుగా విత్తనాల అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని నిలదీశారు. నిఖిల్ ట్రేడర్స్ నుంచి పత్తి విత్తనాల తరలింపు వ్యవహారంపై లోతుగా విచారణ జరుపుతున్నామని, కేసు నమోదు

## టిడిపితోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం

శ్రీకాకుళం,సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో టీడీపీ పనిచేస్తుందని టిడిపి ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. టిడిపి వచ్చిన తరవాతనే బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు దక్కాయన్నారు. మీడియాతో మాట్లాడుతూ జగన్‌పై ప్రజలకు మోజు తగ్గిందని, ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఓట్ల రూపంలో నమోదు అయ్యిందని అన్నారు. ప్రజలు టీడీపీ వైపు చూస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. నవరత్నాలు సైతం సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. సకాలంలో పెన్షన్లు సక్రమంగా అందించలేదని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి ఘన విజయం సాధించబోతోందని అన్నారు. పేదవాడు దౌర్భాగ్య పరిస్థితి అనుభవిస్తున్నాడని తెలిపారు. గ్రామ సచివాలయాలు సక్రమంగా పనిచేయలేదని, ప్రజలు తమ సమస్యలపై టీడీపీని ఆశ్రయిస్తున్నట్లు చెప్పారు. హోదాపై ఐదేల్లుగా జగన్ ఎందుకు మాట్లాడలేక యారని నిలదీశారు. జగన్ పులకేసి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. జగన్ సర్కార్ అరాచక పాలనతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని ఎంపి అన్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లామని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి సీఎంగా చంద్రబాబును చేసేందుకు కార్యకర్తలు, నేతలు సైనికుల్లా పనిచేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వానిది నిరంకుశ పాలన అని టీడీపీ నేత విమర్శించారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే వారిని బెదిరించడం, కేసులు పెట్టి వేధించడం జగన్ పాలనలో పరిపాటిగా మారిందన్నారు. వైసీపీ పాలనపై అన్నివర్గాల ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. కౌంటింగ్‌కు కూడా భారీగా భద్రత ఏర్పాటుచేయాల్సిన దుస్థితిని తీసుకుని వచ్చారని అన్నారు. టీడీపీ పథకాలకు పేర్లు మార్చి కొందరికి మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని తేలిందని అన్నారు. విద్యుత్ కోతలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామ్మోహన్ నాయుడు అన్నారు.

## ఇంటిని ఖాళీ చేయించాలని జెసి ఫిర్యాదు

హైదరాబాద్,మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఓ ఇంటి వివాదంపై పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. హైదరాబాద్‌లో ఉన్న తన ఇంటిని ఓ ఫ్యామిలీ ఖాళీ చేయకపోగా... తన సంతకాలు ఫోర్జరీ చేసిందని ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్ రోడ్డు నెంబర్ 62లో జేసీ దివాకర్ రెడ్డికి ఓ ఇల్లు ఉంది. దీన్ని సాహితీ లక్ష్మీనారాయణ అనే ఫ్యామిలీకి అద్దెకు ఇచ్చారు. ఇప్పుడు వివాదానికి కేంద్రం బిందువు ఈ ఇల్లే. అద్దెకు ఇల్లు ఇచ్చినప్పుడు మూడేళ్లకు ఒప్పందం చేసుకున్నారు. మూడేళ్ల పాటు ఎలాంటి సమస్య రాలేదు. మూడేళ్ల గడవు తీరిపోయి ఏడాది దాటింది. అంటే 2023 మేలోనే ఒప్పందం గడువు ముగిసింది. అప్పటి నుంచి ఇల్లు ఖాళీ చేయాలని సాహితీ లక్ష్మీనారాయణ ఫ్యామిలీని జేసీ దివాకర్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా వాళ్లు పట్టించుకోలేదు. అద్దె ఒప్పంద గడువు ముగిసినా తన ఇల్లు ఖాళీ చేసి ఇవ్వడం లేదని జేసీ దివాకర్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. ఇక్కడ కేసు మరో మలుపు తిరిగింది. కోర్టుకు జేసీ దివాకర్ రెడ్డి పేరుతో ఉన్న ఒప్పందం కోర్టు సమర్పంచినట్టు నోటీసులు వచ్చాయి. గడువు తీరక ముందే ఖాళీ చేయించడం సరికాదని సమాధానం చెప్పాలని అందులో ఉంది. అది చూసి షాక్ తిన్న జేసీ దివాకర్ రెడ్డి ఆ డాక్యుమెంట్స్‌ను ఒకటి పదిసార్లు చెక్ చేశారు. అప్పుడుగానీ అర్థం కాలేదు అది తప్పుడు డాక్యుమెంట్ అని. బూదాటి లక్ష్మీనారాయణ, అతని కుమారుడు సాత్విక్ తన సంతకాన్ని ఫోర్జరీ చేసి సివిల్ కోర్టులో పిటిషన్ వేసినట్టు గుర్తించారు. అందులో తేదీ కూడా 2021 నాటిదిగా గమనించారు. దీని ఆధారంగానే కోర్టు నోటీసులు పంపించిందని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. ఒప్పందం ప్రకారం గడువు ముగిసేలోపు ఇల్లు ఖాళీ చేసి ఇవ్వకపోవడం ఒక తప్పు అయితే... తన సంతకాలను ఫోర్జరీ చేయడం నేరమని జేసీ దివాకర్ రెడ్డి తెలిపారు. జేసీ దివాకర్ రెడ్డి ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం కేసు రిజిస్టర్ అయితే ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందీ వివాదం. లక్ష్మీనారాయణ, సాత్విక్‌తోపాటు వాళ్ల లాయర్ మహమ్మద్ షాజుద్దీన్ తప్పుడు సమాచారంతో కోర్టును కూడా మోసగించారని తన ఫిర్యాదులో జేసీ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండాలి

అమరావతి,ఎన్నికల కమిషన్ రూల్స్ ప్రకారం కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని కౌంటింగ్ ఏజెంట్లకు వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకష్ణారెడ్డి సూచించారు. కౌంటింగ్ జరిగేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.. అవతల పార్టీ వాళ్ళ ఆటలు సాగనివ్వకుండా జాగ్రత్తగా ఉండాలి అని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కౌంటింగ్ ఏజెంట్లకు పార్టీ ముఖ్య నేతలు దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్ ఏజెంట్ల సమావేశానికి ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖచ్చితంగా మళ్ళీ అధికారంలోకి వస్తున్నాం.. జూన్ 9వ తేదీన ప్రమాణస్వీకారం ఉంటుంది అందులో ఎలాంటి అనుమానం లేదు అని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. అలాగే, ఫలితాల ముందు తాత్కాలిక ఆనందాలకు తాము వెళ్లడం లేదని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇక, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తమకే పడ్డాయని.. టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారంటూ మండిపడ్డారు. వారంరోజుల తర్వాత రాష్ట్రానికి టీడీపీ పీడ విరగడ వుతుందని పేర్కొన్నారు. అయితే, బీజేపీతో చంద్రబాబు పొత్తు తర్వాత ఆయనకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తుందని ఆరోపణలు గుప్పించారు. ఈసీ చంద్రబాబు వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయిందంటూ సజ్జల మండిపడ్డారు. ఏపీలో ఎన్నికల కమిషన్ రూల్స్ ప్రకారం కౌంటింగ్ సమయంలో వైఎస్సార్‌సీపీ పోలింగ్ ఏజెంట్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీ ఏజెంట్లతో అప్రమత్తంగా వ్యవహరించాలి. అవతలి పార్టీల ఆటలు సాగనివ్వద్దు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే కచ్చితంగా మళ్లీ అధికారంలోకి వస్తుంది. జూన్ తొమ్మిదో తేదీన ప్రమాణ స్వీకారం ఉంటుంది. అందులో ఎలాంటి అనుమానం లేదు' అని వ్యాఖ్యలు చేశారు.

## పోటీ చేయకుండా మోడీపై అనర్హత వేటు వేయాలి

న్యూఢిల్లీ,ప్రస్తుత లోకసభ ఎన్నికలలో పోటీ చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీని అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన ఒక పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఇది నిరాధార, నిర్లక్ష్యంతో దాఖలుచేసిన పిటిషన్‌గా కోర్టు అభివర్ణించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలు దురుద్దేశంతో కూడుకున్నవని, వీటిని అనుమతించలేమని జస్టిస్ సచిన్ దత్తా పేర్కొన్నారు. తాను పైలట్‌గా పనిచేస్తున్న ఎయిర్ ఇండియా విమానాన్ని 2018లో కూల్చడం ద్వారా దేశ భద్రతను దెబ్బతీయడానికి మోడీ, ఆయన సహచరులు ప్రయత్నించారని కెప్టెన్ దీపక్ కుమార్ తన పిటిషన్‌లో ఆరోపించారు.

# ఆ ఏడు రాష్ట్రాల్లో వచ్చే సీట్లు ఎన్ని?



న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు గెలువడం ఖాయమని బీజేపీ చేస్తున్న ప్రచారంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అమృత్‌సర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'తమిళనాడు, కేరళ, తెలంగాణలో బీజేపీ ఉనికిలోనే లేదు. కర్ణాటకలో బలంగా లేదు. మహారాష్ట్రలో బలహీనంగా ఉండగా.. పశ్చిమ బెంగాల్, ఒడిషాలలో పోటీ ఉన్నది. అలాంటప్పుడు బీజేపీ 400 సీట్లు ఎలా గెలువగలదు?' అని ప్రశ్నించారు. బీజేపీ కొన్ని రాష్ట్రాల్లో గతంలో గెలుచుకున్న సీట్లను ఈసారి కోల్పోతుందని, తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో ఆ పార్టీకి 5 సీట్లు పెంచుకుంటుందని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ కూడా ప్రస్తుత ఎన్నికలపై తన అంచనాను వెల్లడించిన సంగతి తెలిసిందే.

2019లో ఫలితాలు ఇలా..

ఖర్గే వ్యాఖ్యల సారాంశాన్ని అర్థం చేసుకుంటే వాస్తవమే అనిపిస్తుంది. ఈసారి పోలింగ్ సరళిని అంచనా వేస్తున్న రాజకీయ విశ్లేషకులలో కొంతమంది ఇదే విషయాన్ని చెబుతున్నారు. 2019 లోకసభ ఎన్నికల్లో ఈ రాష్ట్రాల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో చూస్తే.. తమిళనాడులోని 39 స్థానాల్లో (డీఎంకే 24, కాంగ్రెస్ 8, సీపీఐ 2, సీపీఎం 2, వీసీకే (విడుతలై చిరుతైగల్ కట్చి) 1, ఐయూఎంఎల్ (ఇండియన్ యూనియన్ ముస్లిమ్ లీగ్) 1, అన్నాడీఎంకే 1) కేరళలో 20 స్థానాలకు గాను (కాంగ్రెస్ 15, సీపీఎం 1, ఇతరులు 4, బీజేపీ 0), తెలంగాణలో 17 స్థానాల్లో (బీఆర్ఎస్ 9, బీజేపీ 4, కాంగ్రెస్ 3, ఎంఐఎం 1), కర్ణాటకలో గత ఎన్నికల్లో 28 స్థానాలకు గాను (బీజేపీ 25, కాంగ్రెస్ 1, జేడీఎస్ 1, ఇతరులు 1) మహారాష్ట్రలోని 48 స్థానాల్లో (బీజేపీ 23, శివసేన 18, ఎన్సీపీ 4, కాంగ్రెస్ 1, ఇతరులు 2 ) ఒడిశాలోని 21 స్థానాల్లో (బీజూ జనతా దళ్ 12, బీజేపీ 8, కాంగ్రెస్ 1), పశ్చిమ బెంగాల్ లో 42 స్థానాలకు గాను (తృణమూల్ కాంగ్రెస్ 22, బీజేపీ 18, కాంగ్రెస్ 2) గెలిచాయి.

ఆ ఏడు రాష్ట్రాల్లో బీజేపీకి ఎన్ని రావొచ్చు?

తమిళనాడు, కేరళ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమబెంగాల్.. ఈ ఏడు రాష్ట్రాలలో 39ం 20ం 17ం 28ం 48ం 21ం 42= 215 సీట్లున్నాయి. వీటిలో గత ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 78 స్థానాలను గెలుచుకున్నది. తమిళనాడు, కేరళలో ఆ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఈసారి ఆ రాష్ట్రాల్లో గత ఎన్నికల ఫలితాలే పునరావృతమౌతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కర్ణాటకలో ఈసారి బీజేపీ డబుల్ డిజిట్ దక్కించుకుంటే గొప్పే అంటున్నారు. మహారాష్ట్రలో గత ఎన్నికల్లో శివసేనతో కలిసి పోటీ చేయడం వల్ల అటు బీజేపీ ఇటు శివసేన రెండూ కలిసి మొత్తం సీట్లలో మెజారిటీ దక్కించుకున్నాయి. ఇప్పుడు అక్కడ శివసేన, ఎన్సీపీ రెండు పార్టీల్లో చీలికకు కారణం కాషాయపార్టీ అనే విమర్శలున్నాయి. ఆ ప్రభావం ఈ ఎన్నికల్లో ఉండబోతున్నదని అనేది అక్కడి పోలింగ్ సరళిని బట్టి చెబుతున్నారు. ఇక బెంగాల్, ఒడిశాలలో 18ం8=26 స్థానాలను గెలుచుకున్న బీజేపీ ఈసారి వాటిని నిలబెట్టుకోవడంతో పాటు అదనంగా ఇంకా కొన్నిసీట్లను దక్కించుకోవడానికి తీవ్రంగానే శ్రమించింది. ఆ ప్రయత్నం ఫలిస్తే కాషాయపార్టీకి కొంత కలిసి వచ్చే అంశమే. కానీ అదంతా ఈజీ కాదు అనే వాదన ఉన్నది. బెంగాల్‌లో 9, ఒడిశాలో 6 స్థానాలకు జూన్ 1న తుది దశలో పోలింగ్ జరగనున్నది. దాని తర్వాత బీజేపీ ఆశించిన సీట్లు ఈ రెండు రాష్ట్రాల్లో సాధ్యమౌతాయా? లేదా అన్నది క్లారిటీ వస్తుంది. ఖర్గే తో పాటు ఇతర రాజకీయ విశ్లేషకులు చెబుతున్నట్టు బీజేపీ ఈ రాష్ట్రాల్లో ఉన్న సీట్లను నిలబెట్టుకోవడమే కాదు గత ఎన్నికల్లో ఆ పార్టీ స్వీప్ చేసిన (అరుణాచల్ ప్రదేశ్ 2/2, హర్యానా 10/10, ఢిల్లీ 7/7, గుజరాత్ 26/26, హిమాచల్‌ప్రదేశ్ 4/4, రాజస్థాన్ 25/24, త్రిపుర 2/2, ఉత్తరాఖండ్ 5/5) లతో పాటు బీహార్, యూపీలలోనూ గత

# భారీగా పెరిగిన సింగరేణి లాభాలు

హైదరాబాద్, : ఎప్పుడూ లేని విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించింది. ఈ ఏడాది అనుకున్న విధంగా ఉత్పత్తి సాధించడంతో పాటు వ్యాపారం కూడా సాగడంతో లాభాలు భారీగానే వస్తాయని కార్మికులు భావిస్తున్నారు. రూ.3 వేల కోట్ల మేర లాభాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. గత ఏడాది లాభాల్లో కార్మికులకు 32 శాతం ఇవ్వగా ఈ ఏడాది ఇంకా ఎక్కువ ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారీగా బొగ్గు ఉత్పత్తి చేసింది. 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్న సింగరేణి 70.02 మిలియన్ టన్నుల వార్షిక లక్ష్యాన్ని సాధించింది. అంతకు ముందు ఏడాది 67.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. ఆ ఏడాది రూ.2,222 కోట్ల లాభాలను ఆర్జించింది. 70.02 మిలియన్ టన్నుల లక్ష్యం సాధించిన సింగరేణి సంస్థ గడిచిన ఏడాది రూ.37 వేల కోట్ల వ్యాపారం చేసినట్లు అంచనా వేస్తోంది. ఇటు బొగ్గు ఉత్పత్తి పెరగడంతో పాటు వ్యాపారం ఎక్కువగానే సాగడంతో లాభాలు ఎక్కువగా ఉంటాయని కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.3 వేల కోట్ల లాభాలు ఉంటాయని చెబుతుండగా, వాస్తవ లాభాలు ప్రకటిస్తే మరింత ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. దేశంలో మరే ఇతర బొగ్గు కంపెనీలో లేని విధంగా సింగరేణి సంస్థ ప్రతి ఏడాది తనకు వచ్చిన నికర లాభాల్లో కొంత శాతం వాటాను లాభాల బోనస్‌గా కార్మికులకు పంచుతోంది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత గతంలో కన్నా ఎక్కువ శాతం లాభాల వాటా బోనస్‌ను ప్రకటిస్తూ వస్తున్నారు. తెలంగాణ రాక ముందు 2013-14లో ఇది 20 శాతం ఉండగా, తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014-15లో 21 శాతం, 2015-16లో 23 శాతం (245.21 కోట్లు) 2016-17లో 25 శాతం (98.85 కోట్లు), 2017-18లో27 శాతం (327.44 కోట్లు), 2018-19లో 28 శాతం (493.82 కోట్లు), 2020-21లో 29 శాతం (79.07 కోట్లు), 2021-22లో 30 శాతం (368.11 కోట్లు) ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరం (2022-23) సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలు రూ.2,222 కోట్లలో 32 శాతం రూ.711.18 కోట్లను లాభాల బోనస్ గా కార్మికులకు చెల్లించారు. వాస్తవానికి లాభాల ప్రకటన ప్రతి ఏడాది ఆలస్యమే అవుతోంది. మార్చితో ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది. సంస్థ ఆడిటింగ్ ముగిసిన వెంటనే సంస్థ చేసిన వ్యాపారం, లాభాలు ప్రకటించాలి. కానీ, సంస్థ ఈ విషయంలో ప్రతి ఏడాది ఆలస్యం చేస్తోంది. దసరా సమయంలో కార్మికులకు ఈ లాభాలు చెల్లిస్తున్నారు. ఈ ఏడాది ముందుగానే ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సింగరేణి లాభాలు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఏడాది అనుకున్న సమయానికి కంటే ముందే లాభాలు కార్మికులకు పంపిణీ చేయనున్నారు. అయితే, ప్రతి ఏడాది పెంపు లాగానే గత ఏడాది 32 శాతం కంటే పెంచాలని కార్మికులు కోరుతున్నారు. అదే జరిగితే దాదాపు రూ.900 కోట్ల మేర లాభాలు పంపిణీ జరగనుంది.



# పాపాల పుట్టగా మధ్యప్రదేశ్ లిక్కర్ కంపెనీ




హైదరాబాద్, మధ్యప్రదేశ్‌కు చెందిన సోం డిస్టిలరీస్ కంపెనీ దేశంలో వివాదస్పద మద్యం తయారీ కంపెనీల్లో ఒకటని పారిశ్రామిక నిపుణులు, రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కంపెనీ వ్యవస్థాపకుడైన జగదీశ్ అరోరా (జేకే అరోరా) తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి, ఇదే సమయంలో కంపెనీ మూలాలను రక్షించుకోడానికి ప్రధాన పార్టీల నేతలతో సఖ్యతతో ఉంటారని భావిస్తున్నారు. అవసరమైనప్పుడు రాజకీయ పార్టీలకు పెద్దయెత్తున ముడుపులను సమర్పించుకొంటారని సమాచారం.

ప్రారంభంతోనే వివాదాలు

1980లో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జేకే అరోరా ఓ చిన్న మద్యం వ్యాపార జీవితాన్ని కలిగి ఉంది. సన్నిహితుల ద్వారా అప్పటి జనతా పార్టీ నేతలకు దగ్గరయ్యారు. ఇప్పటికే కేడియా ఫ్యామిలీ ఆఫ్ కంపెనీస్ మధ్యప్రదేశ్ మద్యం వ్యాపారంలో తిరుగులేనిదిగా చక్రం తిప్పుతోంది. 1980వ దశకం చివర్లో బీజేపీ నుంచి సుందర్‌లాల్ పట్వా సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయనతో సాన్నిహిత్యం ఉన్న అరోరా.. ప్రభుత్వ అండదండలతో భోపాల్‌లో లిక్కర్‌ను తెరిచారు. సోం గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ పేరుతో మద్యాన్ని రిటైలర్లకు సరఫరా చేసేవారు. 1993లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా సీఎంగా దిగ్విజయ్ సింగ్ బాధ్యతలు చేపట్టారు. ఆరోరాకు దిగ్విజయ్‌తోనూ సాన్నిహిత్యం కారణంగా లిక్కర్ పాలసీ విధివిధానాలను అరోరానే రూపొందించినట్టు చెప్పారు. మధ్యప్రదేశ్‌వ్యాప్తంగా అన్ని మద్యం దుకాణాల్లో తన బ్రాండ్ బీర్లు, విస్కీ, రమ్ము మాత్రమే విక్రయించేలా నిబంధనలు తీసుకొచ్చినట్టు వార్తలు వచ్చాయి. పెద్దయెత్తున విమర్శలు వ్యక్తంకాగా, ప్రభుత్వ పెద్దల విజ్ఞప్తితో అరోరా కొంత వెనక్కి తగ్గింది.

అమాయకులతో మృత్యుకేళి

రాజకీయ నేతల అండదండలతో బీజేపీ, కాంగ్రెస్‌పాలిత 23 ఆధారాలు, యూటీల్లో 'సోం కంపెనీ మద్యం' ఏరులై పారే స్థాయికి చేరుకుంది. భోపాల్‌లో సోం కంపెనీ ఏర్పాటుచేసిన దేశంలోనే తొలి స్పిరిట్ పోర్ట్‌ఫోలియోలో మద్యం నాణ్యత ప్రమాణాలు గాలిలో కలిసిపోయాయి. డబ్బులకు ఆశపడి కల్తీ మద్యాన్ని ఈ ప్లాంట్లలో తయారు చేయడంతో 2021లో మధ్యప్రదేశ్‌లో 24 మంది మృత్యువాత పడ్డట్టు జాతీయ హిందీ పత్రిక 'దైనిక్ భాస్కర్' ఓ కథనంలో ప్రదర్శించబడింది. దీని ఫలితంగానే ప్లాంట్‌ను సీజ్ చేసినట్టు వివరించింది. గుజరాత్‌లోనూ ఈ మద్యాన్ని తాగి మరికొందరు మరణించినట్లు ఆరోపణలు ఉన్నాయి. 'సోం' మద్యం విషయంలో ఫిర్యాదులు అందడంతో ఇటీవలే మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ కంపెనీకి నోటీసులు ఇచ్చింది. ఇక పన్ను ఎగవేత ఆరోపణలు కూడా 'సోం' కంపెనీకి కొత్తకాదు. స్థానిక పత్రికల నుంచి రాయిటర్స్ వంటి అంతర్జాతీయ పత్రికల వరకు ఈ ఎగవేత, అక్రమాలకు సంబంధించిన కథనాలు పుంఖానుపుంఖాలుగా వెలువడ్డాయి. 'కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)' 2021లో సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్‌పై దాడులు జరిగాయి. ధరల నిర్ధారణ, సిండికేట్ వంటి అంశాలపై వచ్చిన నేపథ్యంలో సీసీఐ అధికారులు సోం డిస్టిలరీస్ సంస్థపై దాడులు చేశారు.

లోపాయికారి చెల్లింపులు

సీఎం నుంచి స్థానిక కౌన్సిలర్ వరకూ అందరితో మంచిగా ఉండేందుకు గుట్టుచప్పుడు కాకుండా ముడుపులను లక్షిత పార్టీకి, నేతలకు చేరవేయడంలో 'సోం' నిర్వాహకులది అందెవేసినట్లుగా చెప్తారు. పార్టీల ఎన్నికల ప్రచారానికి స్పాన్సర్‌షిప్, నేతలకు గిఫ్టుల రూపంలో ఇండ్లు, బంగారం, భూములను ఎవరికీ తెలియకుండా చేరవేయడం 'సోం' స్పెషాలిటీ. అంతేకాదు.. బీజేపీ, కాంగ్రెస్‌కు ఎన్నికల ఫండింగ్‌లోనూ ఈ సంస్థ కీలకంగా వ్యవహరించినట్లు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను బట్టి అర్థమవుతోంది.

## హుండీ లెక్కింపులో బ్యాంక్ అప్రైజర్ చేతివాటం

కాణిపాకం,చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ హుండీల లెక్కింపులో బ్యాంకు అప్రైజర్ చేతివాటం ప్రదర్శించాడు. భక్తులు స్వామివారికి సమర్పించిన బంగారం, వెండి తదితర కానుకలను ఆలయ ఆస్థాన మండపంలో గురువారం లెక్కించారు.

# తెలంగాణలో మళ్లీ మండుటెండలు

హైదరాబాద్, తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. అకాల వర్షాలు ముఖం చాటేయడంతో ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మళ్లీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో జూన్ ఒకటి నుంచి మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ ఒకటిన భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. మరో వైపు నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రుతుపవనాలు లక్షద్వీప్ ప్రాంతం మీదుగా కేరళలోకి ప్రవేశించాయని పేర్కొంది. రుతుపవనాల విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని భాగాలు, నైరుతి, మధ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, సిక్కింలోని పలు ప్రాంతాల్లోకి రాబోయే రెండుమూడు రోజుల్లోనే విస్తరిస్తాయని వాతావరణశాఖ తెలిపింది.

## పాలప్యాకెట్ కోసం వెళితే ప్రాణం తీసిన డిసిఎం

హైదరాబాద్, నగరశివారు ప్రాంతంలో దారుణ ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం పాలప్యాకెట్ కోసం వెళ్లిన ఓ వ్యక్తి డిసిఎం రూపంలో వచ్చిన మృత్యువుకు బలయ్యాడు. పాల ప్యాకెట్ కోసం ఉదయాన్నే ఆ తండ్రి తన రెండేళ్ల చిన్నారితో కలిసి వెళ్లాడు. ఇంతలోనే డీసీఎం రూపంలో మృత్యువు అతన్ని కబళించింది. ఏం జరుగుతుందో తెలియని ఆ చిన్నారి గాయాలతో తండ్రి మృతదేహం వద్దే కన్నీళ్లు ఏడుస్తూ కూర్చున్నాడు. స్థానికులు సదరు చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్ శివారు అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ లోని ఇనాంగూడ వద్ద హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై గురువారం ఉదయం కనకప్రసాద్ అనే వ్యక్తి తన రెండేళ్ల కుమారుడితో కలిసి పాల ప్యాకెట్ తీసుకొచ్చేందుకు వెళ్లారు. ఈ క్రమంలో హైవేపై వీరు వెళ్తున్న బైక్‌ను విజయవాడ నుంచి వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రసాద్ మృతి చెందారు. బాలుడికి గాయాలు కాగా.. తండ్రి మృతదేహం వద్దే ఏడుస్తూ కూర్చున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఏపీలోని కొవ్వూరు ప్రాంతానికి చెందినదిగా గుర్తించారు. జీవనోపాధి కోసం 10 రోజుల క్రితమే వీరి కుటుంబం ఈ ప్రాంతానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## ఎపి ఎన్నికల కౌంటింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు

అమరావతి,ఎపిలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కౌంటింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. భద్రతాబలగాలను రంగంలోకి దింపుతోంది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కావడంతో కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, బలగాలను పహారా పెడుతున్నారు. మూడు రోజులపాటు మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించారు. విజయోత్సవాలను నిషేధించారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూము అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఇప్పటికే అధికారులకు సూచించారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపుకు సంబంధించిన ఏర్పాట్లను ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలు సమీక్షించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. కౌంటింగ్ పక్రియ చేపట్టేందుకు చేసిన, చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల అధికారులు కోరారు. కౌంటింగ్‌కు వచ్చే ఆయా పార్టీల ఏజెంట్లు ముందస్తుగానే పాసులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ వచ్చే అభ్యర్థులు, ఏజెంట్లు వాహనాలను కౌంటింగ్ కేంద్రం వద్దకు అనుమతించేందుకు ముందస్తుగానే పాస్లు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిచ్చేది లేదన్నారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఓట్ల లెక్కింపు పక్రియను నిర్వహించేందుకు చేపట్టిన చర్యలను వివరించారు. ఈసారి భారీగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రోఅబ్జర్వర్లు తదితరులతోపాటు ఇతర సిబ్బంది కౌంటింగ్ పక్రియ అనుబంధ విధుల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా మధ్య పక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సరైన విధంగా బ్యారికేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు, వాహనాల పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు, రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడి ప్రణాళిక, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు అవసరమైన ఏర్పాట్లు, మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు తదితర అంశాలను వివరించారు. కౌంటింగ్ రోజు, ఆ తరువాత ఎంత వరకు అవసరమో అంతవరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఒకరు గెలిస్తే మరొకరు ఓడతారని, గొడవలు చేసినంత మాత్రాన ఫలితాలు తారుమారు కావన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేంత వరకు అభ్యర్థుల ఏజెంట్లు అందుబాటులో ఉండాలన్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం గెలిచిన, ఓటమి పాలైన అభ్యర్థులు, వారి ప్రతినిధులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫలితాలు వెలువడిన తరువాత ఊరేగింపులు, డీజేలకు, ర్యాలీలకు అనుమతులు లేవన్నారు. రౌండ్ల వారీగా ఓట్లు లెక్కింపు చేపట్టి జాప్యం లేకుండా ఫలితాల వెల్లడికి చర్యలు తీసుకుంటున్నట్లు సీఈఓ మీనా తెలిపారు. కౌంటింగ్ సెంటర్‌లో, సెంటర్ బయట జరిగేటప్పుడు అవాంచనీయ సంఘటనలు సంబంధిత రిటర్నింగ్ అధికారి వెంటనే స్పందించాలని తెలిపారు. అలాగే పోలింగ్ రోజున ఈవీఎంలు ధ్వంసం చేసిన కేసులలో ఉన్న వారిని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తర్వాత రోజున హింసాత్మక ఘటనలలో పాల్గొన్న వారిని కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించవద్దని మీనా సూచించారు.

# కార్పోరేట్ స్కూళ్ల దోపిడీకి కళ్లెం వేసేదెవరు



హైదరాబాద్,జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. అకడమిక్ కేలండర్‌ను ఇటీవలే ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ మాత్రం చేయడం లేదు. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి కార్పోరేట్ స్కూళ్ల నుంచి వాటాలు ముట్టేవని, అందువల్ల ఫీజులను తగ్గించలేకపోయారు. అలాగే కార్పోరేట్ స్కూళ్లి తమ ఇష్టానుసారం ఫీజులను నిర్ణయిస్తున్నాయి. విధిలేక కొందరు తల్లిదండ్రలుఉ చెమటోడ్చి పిల్లల చదువల కోసం వెచ్చిస్తున్నారు. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకుంటుందా లేదా అన్నది మరో పక్షం రోజుల్లో తేలనుంది. ఇప్పటికే వచ్చే ఏడాదికి సంబంధించి అడ్మిషన్ల వ్యవహారం పూర్తయ్యింది. ప్రైవేట్ స్కూళు యధావిధిగా వసూళ్లకు తెగబడ్డాయి. వివిధ రకాల ఫీజులు, తదితరాలతో తల్లిదండ్రులను పీల్చి పిప్పిచేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో వీరి దృష్టి అంతా వసూళ్లపైనే ఉంది. విద్యార్థులు, టీచర్లపై వారికి దృష్టి ఉండడం లేదు. టీచర్లకు సకాలంలో జీతాలు ఇవ్వాలన్న లక్ష్యం పక్కకు పోయింది. కరోనా కాలంలో తామే దివాళా తీసామని ఏడుపు మొఖాలు పెడుతున్నాయి. ఫీజలును పెంచేసి డబ్బులు లాగేయాలన్న లక్ష్యంతో కార్పోరేట్ స్కూళ్లు తల్లిదండ్రులను వేధించడం అలవాటుగా చేసుకున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థలు తమ డబ్బు కోసం విద్యావ్యాపారాన్ని నిర్లజ్జగా కొనసాగిస్తున్నారు. తమ ఫీజులను రాబట్టుకనే క్రమంలో వారు ఎంత కఠినానికైనా దిగజారుతున్నారు. అంతా మీ పిల్లల కోసమే అని చెప్పి పరోక్షంగా తప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో ఫీజుల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం రంగంలోకి దిగాలి. ఇబ్బడిముబ్బడిగా లక్షల్లో పెంచేసిన ఫీజులను నియంత్రించాలి. అదే క్రమంలో ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు చదువును కొనే దుస్థితి నుంచి బయటపడేలా చేయాలి. సామాన్యులకు చదవును దగ్గర చేసేందుకు ఎంతయినా ఖర్చు చేయాలి. అప్పుడే విద్యారగం పటిష్టం కాగలదు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గగలదు. లేకుంటే విద్య కోసం పేదలు సైతం లక్షల్లో ఖర్చు చేసేందుకు అప్పుల బారిన పడుతున్నారు. కార్పోరేట్ స్కూళ్ ఫీజు దోపిడీలను అరికట్టాలి. నిర్ణీత ఫీజులు ఉండేలా చూడాలి. అందుకు తెలుగు రాష్ట్రాల్లో గట్టి కృషిజరగాలి. గతంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్క లేదు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇంతటి ఉదాత్తమైన పథకం ఎందుకనో ముందుకు సాగడం లేదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుందని తెలిసినా దాని గురించి పట్టించుకోవడం లేదు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు సర్కార్ స్కూళ్లోనే లభించాలి. గతంలో బాగా పనిచేసిన ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యం చేయకుండా ముందస్తు చర్యలకు దిగాలి. ప్రముఖులు లేదా నిపుణుల సలహాలతో ముందుకు సాగాలి. సామాన్యులకు విద్యను చేరువచేసే లక్ష్యంతో అనేక విధాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టాలి. ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలన్నీ పూర్తిగా మార్చేందుకు పక్కాగా కార్యక్రమం అమలు చేయాలి. నిధుల కేటాయింపులో విద్యావైద్యరంగాలకు పెద్దపీట వేయాలి. ప్రతి పిల్లాడిని చదివించడమే కాదు.. వారు భావితరంతో పోటీ పడాలన్న లక్ష్యం మేరకు ముందుకు సాగేలా చేయాలి. వీటన్నింటితో పాటు తెలుగును తప్పనిసరి స్జబెక్టుగా చేయాలి.. దీంతో కార్పోరేట్ స్కూళ్ల ఫీజు దోపిడీకి కళ్లెం పడనుంది. వేలకోట్లు ప్రజల నుంచి పీలుస్తున్న విద్యాసంస్థలకు ముకుతాడు పడనుంది. ప్రభుత్వమే నాణ్యమైన విద్యను, ఇంగ్లీష్ మీడియాన్ని ప్రకటించి ముందుకు సాగితే విద్యారంగంలో విప్లవం రాకమానదు.

# టోల్‌ఛార్జీల బాదుడు తప్పదు...



న్యూఢిల్లీ, దేశంలో రోడ్ల కనెక్టివిటీని బాగా పెంచామని, జాతీయరహదారులను విస్తరించామని బిజెపి పదేపదే గొప్పలు చెప్పుకుంటోంది. ఈ క్రమంలో అందుకు తగ్గట్లుగానే పెట్రో ధరలను బాగానే పెంచింది. వాహన ఛార్జీలను పెంచారు. తాజాగా మరోమారు టోల్ వలిచేందుకు కేంద్రం సిద్దంగా ఉంది. వాహనదారులు కూడా అందుకు సిద్దపడాల్సిందే. దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనుంది. ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు జరుగుతోందని సమాచారం. లారీ యజమానుల లెక్కల ప్రకారం అన్ని రోడ్లపై కలిపి ప్రతి ఏడాది టోల్‌గేట్ల రూపంలో రూ.17 వేల కోట్లు వసూలు అవుతోంది. దీని ప్రకారం ఐదుశాతం పెంచితే రూ.850 కోట్లు, ఏడుశాతం పెంచితే రూ.1190 కోట్లు భారం పడుతుందని లారీ యజమానుల సంఘం నాయకులు తెలిపారు. ఇది లెక్కల్లో కనిపించేదేనని, కనిపించని భారాలు ఇంకా ఉంటాయని వారు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే టోల్ ఛార్జీలను బాదేయాలని చూసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల దరిమిలా ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ మొదటి వారంలోనే టోల్ పెంపు నిర్ణయాన్ని అమలులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 55 జాతీయ రహదారుల్లో 8683.15 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. వీటిపై సుమారు 72 వరకూ టోల్‌గేట్లు ఉన్నాయి. ఇచ్ఛాపురం నుండి తడ వరకూ ఉన్న 16వ నెంబరు జాతీయ రహదారిపై 16 టోల్‌ప్లాజాలు ఏర్పాటు చేశారు. 1997లో కిలోమీటర్లుకు రూ.1.50 పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రం లోని జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయలు వరకూ వసూలు చేస్తోంది. కార్లు, బస్సులు, ఇతర వాహనాలకు వాటి స్థాయినిబట్టి కిలోమీటరుకు నాలుగు రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు. టోల్‌గేటుకు టోల్‌గేటుకు మధ్య నియమిత దూరం ఉండాలనే నిబంధనను అధికారులు పాటించడం లేదు. కొన్నిచోట్ల టోల్‌గేట్లు 40 కిలోమీటర్ల లోపు ఉంటే కొన్ని చోట్ల 60 కిలోమీటర్ల లోపు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో పొట్టిపాడు, కలపర్రు మధ్య 21 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టులకు తీసుకున్న వారికి ఏదోఒక స్థానంలో టోల్‌గేట్ కట్టబెట్టే పేరుతో ఇష్టారాజ్యంగా అప్పగించేశారు. దీనివల్ల లారీ యజమానులపై ఎక్కువభారం పడుతోంది.టోల్‌గేట్లు కూడా ఒక్క పద్ధతి ప్రకారం వసూలు ఉండటం లేదు. టోల్‌ట్యాక్స్‌కు సంబంధించి గతంలో కారు, లైట్, హెవీ వెహికల్ అని మూడు కేటగిరీలు మాత్రమే ఉండేవి. ఇలా అయితే ఎన్ని యాక్సిల్స్ ఉన్నా ఒకే ఫీజు ఉండేది. అయితే రోడ్డు అరుగుదల పేరుతో హెవీ వెహికల్స్‌ను నాలుగు రకాలుగా విభజించారు. త్రీయాక్సిల్, ఫోర్త్, సిక్స్ యాక్సిల్, ఎర్త్‌మూవింగ్ ఎక్విప్‌మెంట్స్ అంటూ పెంచుకుంటూ పోయారు. దీంతో టోల్‌భారం పెరిగిపోయింది.టోల్‌ట్యాక్స్ ఎంత పెంచినా అ భారం చివరకు వస్తువులను రవాణా చేసుకునే సంస్థలు, వ్యక్తుల మీదే పడుతుంది. పెరిగిన టోల్‌కు అనుగుణంగా రవాణా ఛార్జీలను లారీ యజమానులు పెంచుతున్నారు.

# క్రీడారంగానికి ప్రోత్సాహం పెరగాలి

నిజామాబాద్, క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావి క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలవలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు.

దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోల్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. హైదరాబాద, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. నిజామబాద్ నుంచి సౌమ్య ఫుట్‌బాల్‌కు ఎన్నిక కావడం



ఆనందించదగ్గ విషయం. అలాగే మాలావత్ పూర్ణ అంతర్జాతీయంగా పర్వతారోహకులుగా పేఎన్నిక గనడం స్ఫూర్తిదాయకం. ఇలాంటి వారికి ప్రభుత్వ ప్రోత్సాహం కూడా దోహదపడింది. క్రీడా రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయించడం ద్వారా వారిలో ప్రోత్సాహాన్ని నింపాలి. దొంగ సర్టిఫికెట్లకు అవకాశం లేకుండా నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి.విద్యా ఉద్యోగాల్లో క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్లను వర్తింప చేస్తే మరింత మంచి ఫలితాన్ని రాబట్టగలం. ఇది క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని విద్యారంగ నిపుణులు సైతం అభినందిస్తున్నారు. ఇది ఓ రకంగా క్రీడాకారులకు ఎంతో మేలు చేసే నిర్ణయంగా చూడాలి. దీంతో తమకు ఉద్యోగాలు దక్కగలవన్న భరోసా వారిలో ఏర్పడుతుంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత పలు సందర్భాల్లో క్రీడారంగ రిజర్వేషన్లపై అనేక విజ్ఞప్తులు వచ్చాయి. ఇలా అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి.

# కేరళ రాజకీయాల్లో మళ్లీ బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు



న్యూఢిల్లీ, కేరళ రాజకీయాల్లో మరోసారి బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిపైనే ఈ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశిథరూర్ సహాయకుడు బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు చిక్కడం కలకలం రేపుతోంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించడంతో కస్టమ్స్ అధికారులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తనిఖీలు చేయగా వారి వద్ద 500 గ్రాములకు పైగా బరువున్న మందపాటి బంగారపు గొలుసును గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.35లక్షలు ఉంటుందని తెలిపారు. దీనికి సరైన పత్రాలు చూపించనందున అధికారులు వారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు ఎంపీ శశిథరూర్ సహాయకుడు శివ కుమార్ ప్రసాద్ అని అధికారులు తెలిపారు. అతడి వద్ద ఏరోడ్రోమ్ ఎంట్రీ పర్మిట్ ఉందని పేర్కొన్నారు. అది ఎంపీ ప్రోటోకాల్ బృందంలో భాగంగా తీసుకున్నాడా? అనే కోణంలో పరిశీలిస్తున్నామని వెల్లడించారు. తాజా పరిణామాలపై శశిథరూర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ధర్మశాలలో ఉండగా ఈ విషయం తెలిసి షాకయ్యా. అతడు గతంలో నా దగ్గర పనిచేశాడు. ఉద్యోగం నుంచి రిటైర్మెంట్ తీసుకున్న ఆ 72 ఏళ్ల వ్యక్తి తరచూ డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితుల్లో ఉన్నాడు. అందుకే మానవతా దృక్పథంతో పార్ట్ టైం కింద మళ్లీ విధుల్లోకి తీసుకున్నా. ఎయిర్‌పోర్టు ఫెసిలిటేషన్ విషయంలో నాకు అసిస్టెంట్‌గా సేవలు అందిస్తున్నాడు. అయితే ఇలాంటి తప్పులను క్షమించను. ఈ కేసు దర్యాప్తు కోసం అధికారులకు అన్ని విధాలా సహకరిస్తాను. చట్టం తన పని తాను చేసుకుపోతుందని థరూర్ రాసుకొచ్చారు. ఈ వ్యవహారం కేరళ రాజకీయాల్లో దుమారం రేపింది. తాజా ఎన్నికల్లో తిరువనంతపురం నుంచి థరూర్‌పై పోటీ చేసిన కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ దీనిపై స్పందిస్తూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అంతకు ముందు సీఎం సెక్రటరీ బంగారం స్మగ్లింగ్‌లో చిక్కారు. ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ సహాయకుడిని అరెస్టు చేశారు. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలైన సీపీఎం, కాంగ్రెస్.. పసిడి అక్రమ రవాణాలోనూ భాగస్వాములయ్యాయి' అని దుయ్యబట్టారు. 2020లో దుబాయ్ నుంచి తిరువనంతపురం వచ్చిన యూఏఈ దౌత్యకార్యాలయ సిబ్బంది బ్యాగుల్లో 30 కిలోల బంగారం బయటపడిన సంగతి తెలిసిందే. ఆ బ్యాగును కేరళ సీఎం పనరయి విజయన్ స్వయంగా నిర్వహించే ఐటీశాఖలో ఓ ప్రాజెక్టులో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేసిన స్వప్నా సురేశ్ తెప్పించినట్లు తేలింది. అయితే, ఈ స్మగ్లింగ్ (ఉనీటె ఈూపబీణతెతినిణ) వెనుక సీఎం, ఆయన కుటుంబసభ్యులకూ భాగం ఉందంటూ ఆమె చేసిన ఆరోపణలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాలను కుదిపేశాయి.

# బీజేపీ అగ్రనేతల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం?!



హైదరాబాద్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ మాజీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోందా? బీజేపీలో అన్నీ తామే అని ఇప్పటిదాకా చెప్పుకొంటున్న 'మోదీ–షా' ద్వయానికి గడ్కరీ త్వరలో చెక్ పెట్టబోతున్నారా? బీజేపీలో గత కొన్నిరోజులుగా జరుగుతున్న పరిణామాలు, జాతీయ–అంతర్జాతీయ పత్రికల్లో వస్తున్న విశ్లేషణలు ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి.

### సంజయ్ రౌత్ వ్యాఖ్యలతో మళ్లీ తెరమీదకు

మోదీ–షా ద్వయానికి గడ్కరీ వర్గానికి మధ్య గడిచిన కొన్నేండ్లుగా విభేదాలు కొనసాగుతున్నాయన్నది బహిరంగ రహస్యమే. అయితే, నాగ్‌పూర్‌లో గడ్కరీని ఓడించడానికి మోదీ, షా, ఫడ్నవీస్‌తో కలిసి పనిచేశారంటూ శివసేన (ఉద్ధవ్ వర్గం) నేత సంజయ్ రౌత్ ఇటీవల వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. దీన్ని బలపరుస్తూ గడ్కరీకి అనుకూలవర్గంగా చెప్పుకొనే 1.5 లక్షల మంది నాగ్‌పూర్ ఓటర్ల పేర్లు జాబితాలో కనిపించలేదని వార్తలు వచ్చాయి.ఎన్నికల సమయంలో గడ్కరీకి సపోర్ట్‌గా మోదీ, షా ఎలాంటి ప్రచారం చేయలేదు. బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో గడ్కరీ పేరును కూడా మోదీ తొలగించారు. తనను ఓడించడానికి ప్రయత్నించిన మోదీతో ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమైన విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే, ఈ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయో ముగిసిన తర్వాత గడ్కరీ వర్గం తదుపరి కార్యాచరణకు దిగే అవకాశమున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. దీని కోసం తనకు ఎప్పుడూ అండగా ఉండే ఆరెస్సెస్ నేతలను గడ్కరీ సంప్రదింపులు జరుపుతున్నారు.

### అసంతృప్తి ఇప్పటిది కాదు..

బీజేపీలో మోదీ–షా పెత్తనంపై ఆ పార్టీ అగ్రనేతలకు ఎప్పటినుంచో అసంతృప్తి ఉన్నది. అయితే, గడ్కరీ మాత్రమే ఎప్పటికప్పుడూ మోదీ–షా వ్యవహారశైలిని ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో ఎండగడుతూ వస్తున్నారు. మౌలిక సదుపాయాల్లో అద్భుతాలు చేయవలసి ఉంది, కేంద్రసర్కారు సకాలంలో స్పందించినట్లు ఇది కుదరట్లేదని 2022లో సొంత ప్రభుత్వంపైనే గడ్కరీ విరుచుకుపడ్డారు. వాజ్‌పేయీ, అద్వానీ, దీన్‌దయాళ్ కృషి వల్లే నేడు బీజేపీ అధికారంలోకి వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం కోసమే రాజకీయాలు ఉన్నాయని, వాడుకొని వదిలేయాలని వాపోయారు. దీంతో 2022లో బీజేపీ పార్లమెంటరీ బోర్డు నుంచి మోదీ.. గడ్కరీకి ఉద్వాసన పలికారు. పార్టీ ప్రచార కార్యక్రమాల్లో ఆయనకు ప్రాధాన్యత తగ్గించారు.

### ఎన్నికల తర్వాత తిరుగుబావుటా!

కేంద్ర జాతీయ మంత్రిగా ఉన్న గడ్కరీ హయాంలో హైవేలు కొంతమేర బాగుపడ్డ కొన్ని పత్రికలు వార్తలు రాశాయి. అయితే, ఈ క్రెడిట్‌ను గడ్కరీకి దక్కకుండా చేసిన మోదీ.. ఇది తమ ప్రభుత్వ ఘనతగా చెప్పుకొన్నారు. ఇదేసమయంలో సరిగ్గా ఎన్నికల ముందే ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేలో అవసరం లేకపోయినా ఎక్కువ నిధులు ఖర్చు చేశారంటూ కాగ్ నివేదిక ఇచ్చింది. గడ్కరీని ఇరుకున పెట్టేందుకే మోదీ ఇలా చేశారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక, తన స్వరాష్ట్రం మహారాష్ట్రకు రావాల్సిన ఫాక్స్‌కాన్, ఎయిర్‌క్రాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలను గుజరాత్‌కు మోదీ తరలించడం అసహనాన్ని పెంచినట్లు చెబుతున్నారు.వెరసి.. మోదీ–షా ద్వయంపై గడ్కరీ వర్గం ఎన్నికల తర్వాత తిరుగుబావుటా ఎగురవేయ వచ్చన్న వార్తలు వస్తున్నాయి. అయితే, గడ్కరీ తిరుగుబాటు చేస్తే ఆయనకు కూడా ప్రమాదమేనని చెప్తున్నారు. గడ్కరీ కుమారుడు ప్రధాన నిందితుడిగా ఉన్న 2009నాటి 'గడ్కరీ కారులో ఏడేండ్ల బాలిక మృతదేహం' కేసును ఇప్పుడు కేంద్రం మళ్లీ తెరమీదకు తీసుకువచ్చినట్లు, గడ్కరీని ఇరుకున పెట్టొచ్చని అంటున్నారు. కాగా, 'మోదీ తర్వాత పీఎంగా ఎవరు?' అన్న ప్రశ్నకు సమాధానంగా 'ది ఎకానమిస్ట్' ఇటీవల రాసిన ఓ కథనంలో ముగ్గురు వ్యక్తుల్లో గడ్కరీ కూడా ఉండటం కొసమెరుపు.

# ఎన్నికల ప్రచారంలో మోడీ అనేక ఉల్లంఘనలు

న్యూఢిల్లీ,ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలదేన్నారు. తాము కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేశామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జూన్ 4న ప్రత్యామ్నాయ సర్కారు ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోదీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలుచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. స్పష్టమైన ఆధిక్యంతో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ.. దేశానికి సమ్మిళిత, జాతీయవాద ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోనూ వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. గాంధీ గురించి బహుశా ఆయన చదివి ఉండకపోవచ్చు. కానీ, మహాత్ముడు ప్రపంచవ్యాప్తంగా తెలుసు. ఐరాస సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోదీకి గాంధీ గురించి తెలియకపోతే.. రాజ్యాంగం గురించి కూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4 తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాంధీజీపై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మహాత్మాగాంధీ గురించి సినిమా చూసిన తర్వాత చాలామంది తెలుసుకున్నారని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ.. ప్రధానమంత్రి చదువుకుని ఉంటే ఇలాంటి మాటలు చెప్పువారుకాదన్నారు. ఆయన ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గాంధీ గురించి ప్రధానికి తెలియకపోతే రాజ్యాంగం గురించి కూడా తెలియదని అన్నారు. జూన్ 4 తర్వాత మోదీకి ఖాళీ సమయం దొరికితే గాంధీ ఆత్మకథ, సత్యంతో నా అనుభవాలు పుస్తకాలను తప్పక చదవాలన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని ఖర్గే విమర్శించారు. ఈ ఎన్నికలు



చిరకాలం గుర్తుండిపోతాయని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు కుల, మతాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఓట్లు వేశారన్నారు. మోదీ మాయమాటలను దేశ ప్రజలు నమ్మలేదన్నారు. జూన్4 తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని ఖర్గే తెలిపారు.కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం చేయడానికి వెళ్లడంపై ఖర్గే ఘాటుగా స్పందించారు. వివేకానంద కేంద్రంలో ధ్యానం చేయడం వల్లనో, గంగలో స్నానం చేయడం వల్లనో విజ్ఞానం లభించదని,చదువుకోవడం ద్వారా జ్ఞానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను మతంతో ముడిపెట్టి బీజేపీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిందని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేశారన్నారు. మోదీ ప్రభుత్వం నియంతృత్వం వైపు వెళుతోందని, ఈ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఖర్గే విమర్శించారు.

## ఇండియా కూటమిదే అధికారం

న్యూఢిల్లీ,లోక్ సభ ఎన్నికల్లో ఇండియా నిర్ణయాత్మక తీర్పును పొందుతుందని , 48 గంటల్లోనే ప్రధానిని ఎన్నుకుంటుందని కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం తెలిపారు. ఇండియా బ్లాక్ గరిష్ఠ సీట్లను పొందగలదని కూడా ఆయన తెలిపారు. ఏడోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇండియన్ నేషనల్ డెవలప్ మెంట్ ఇన్క్లూజివ్ అలెయెన్స్(ఇండియా) దిగువ సభలో 272కు పైగా సీట్లు గెలుచుకుంటుందన్న ధీమా వ్యక్తం చేశారు.ఇండియా 'జన్బంధన్' పార్టీలో ప్రజా తీర్పును పొందాక ఎన్ డిఏ పార్టీలు కూడా సంకీర్ణంలో చేరతాయి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని తీసుకోవాలి, ఎవరిని తీసుకోకూడదనేది నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com